

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## నిజామాబాద్ కామారెడ్డి

బుధవారం 26 ఫిబ్రవరి 2025 6 పేజీలు



### సౌకర్యాల కల్పనపై

# ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలి

## కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

## - రంజాన్ మాసం ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

రంజాన్ మాసం ప్రారంభం అవుతున్న నేపథ్యంలో సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. కలెక్టర్ తన ఛాంబర్‌లో మంగళవారం జిల్లా అధికారులతో సమావేశమై, రంజాన్ ఉపవాస దీక్షల సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లు, కల్పించాల్సిన సౌకర్యాలపై సమీక్ష జరిపారు. ఎలాంటి ఇబ్బందులు, లోటుపాట్లకు తావులేకుండా జిల్లా వ్యాప్తంగా అన్ని పట్టణాలు, మండల కేంద్రాలు, గ్రామాలలో మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా సమన్వయంతో పని చేయాలని అధికారులకు సూచించారు. ప్రధానంగా ఎక్కడ కూడా తాగునీరు, పారిశుధ్యం వంటి సమస్యలు తలెత్తకుండా క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బందికి బాధ్యతలు పురమాయిస్తూ, నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం అంతరాయం లేకుండా చూడాలని,





వీధిలైట్ల మరమ్మతులు జరిపించాలన్నారు. బోర్లు, పైప్ లైన్ మరమ్మతులు ఉంటే ముందస్తుగా చేపట్టాలని తెలిపారు. అన్ని ప్రాంతాలకు నీటి సరఫరా జరిగేలా చర్యలు చేపట్టాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. ప్రార్థనా సమయాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని విద్యుత్ శాఖ ఎస్ఈకి సూచించారు. మసీదులు, ఈద్గాల వద్ద పారిశుధ్య సమస్య లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎక్కడ కూడా శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, సమస్యాత్మక ప్రాంతాలలో ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. కాగా, వేసవి సీజన్ ప్రారంభం అవుతున్న దృష్ట్యా తాగునీటి సరఫరాకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని మిషన్ భగీరథ ఈ.ఈ రాకేష్‌కు

(మిగతా 2లో)

### డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో

# ఏర్పాట్లు పూర్తి చేయాలి

## - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

శాసన మండలి ఎన్నికల నేపథ్యంలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. స్థానిక ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి అన్ని వసతులు ఏర్పాటు చేయాలని, వాతావరణంలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్న దృష్ట్యా త్రాగునీరు, షామియానాలు ఏర్పాటుచేయాలని తెలిపారు. జిల్లాలోని మూడు డివిజన్ లో



నేపథ్యంలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో సీటింగ్ ఏర్పాట్లు, షామియానాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణ చేయనున్న సిబ్బందికి భోజన వసతులు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణకు వినియోగించే మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ చేయనున్న సామాగ్రినీ, బ్యాలెట్ బాక్స్ లను కలెక్టర్ పరిశీలించారు. బుధవారం నాడు మెటీరియల్ పంపిణీ చేయనున్న వివరాలను అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వి.విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి మసూద్ అహ్మద్, కామారెడ్డి

(మిగతా 2లో)



### ఆటలాడుకుంటూ వెళ్లి కుంటలో పడి

# ఇద్దరు చిన్నారుల మృతి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

సైకిల్ తొక్కుతూ ఆటలాడుకుంటూ వెళ్తున్న ఇద్దరు చిన్నారులు కుంటలో పడి మృతి చెందిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కామారెడ్డి పట్టణానికి చెందిన రామేశ్వరంపల్లి వాణి కుంటలో ఈ సంఘటన జరిగింది. ఇందిరానగర్ కాలనీకి చెందిన

(మిగతా 2లో)





### పట్టభద్రుల, టీచర్స్ ఎమ్మెల్సీ

2లో

# ఎన్నికలకు రంగం సిద్ధం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



- భారీబందోబస్తు ఏర్పాటు
- జిల్లా అధికారుల సమన్వయంతో కలిసి ఎన్నికల నిర్వహణ
- ఓటరు కానీవారు పోలింగ్ కేంద్రం వద్దకు అనుమతి నిరాకరణ
- పోలింగ్ కేంద్రం వద్ద 100 మీటర్ల, 200 మీటర్ల పరిధిలో ఆంక్షలు
- జిల్లా ఎస్పీ సింధుశర్మ

### మహాశివరాత్రి ఉత్సవాలకు ముస్తాబైన తాండూర్

# త్రీలింగ రామేశ్వరాలయం

## - నాలుగు రోజుల పాటు అత్యంత వైభవంగా ఉత్సవాలు

## - ఆలయ దర్శనానికి వేలాదిగా తరలి రానున్న భక్తులు

**సూర్య ,నాగిరెడ్డిపేట్**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని వెయ్యి ఏళ్ల నాటి ఎంతో ప్రసిద్ధిగాంచిన అతి పురాతన శైవ క్షేత్రమైన నాగిరెడ్డిపేట్ మండలంలోని తాండూరు గ్రామంలోని త్రీలింగ రామేశ్వర ఆలయం మహాశివరాత్రి ఉత్సవాలకు ముస్తాబైంది. మహాశివరాత్రి సందర్భంగా ప్రతి ఏటా ఆలయం వద్ద ఉత్సవాలు ఎంతో ఘనంగా నిర్వహిస్తారు. దీనిలో భాగంగానే ఈ మహాశివరాత్రి సందర్భంగా ఆలయం వద్ద నాలుగు రోజులపాటు ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాలకు వేలాదిగా భక్తులు ఆలయాన్ని దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు జరుపుతారు. ఉత్సవాలకు ఆలయ కమిటీ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. మహాశివరాత్రి సందర్భంగా బుధవారం నుంచి ఉత్సవాలు

(మిగతా 2లో)





# పట్టభద్రుల, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలకు రంగం సిద్ధం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లాలో జరుగనున్న పట్టభద్రుల టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల దృష్ట్యా జిల్లాలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ సింధు శర్మ తెలిపారు.ఈ నెల 27న జరుగు పట్టభద్రుల, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా జిల్లా ఎస్పీ సింధుశర్మ మాట్లాడుతూకామారెడ్డి జిల్లా వ్యాప్తంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ మరియు టీచర్స్ ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాలు 54, లొకేషన్లు 27 పోలింగ్ జరుగుతుందనీ తెలిపిన్నారు. ఆయుధ పహారాలో పోలింగ్ సామాగ్రిని తరలించడం జరుగుతుంది అన్నారు. 8 రూట్స్ లలో సిబ్బంది అప్రమత్తంగా ఉంటారు. 08 స్ట్రైకింగ్ ఫోర్స్ టీమ్స్, 8 స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ టీమ్స్ ఏర్పాటు చేశాం అన్నారు. పోలింగ్ బూత్ ల వద్ద స్టాటిస్టికల్ సిబ్బంది ఉంటారు. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి డిఎస్పిలు /04 , సిఐలు/ 80, ఎస్ఐలు/33, ఏఎస్ఐ, హెడ్ కానిస్టేబుళ్లు/ 58, కానిస్టేబుళ్లు/ 174, హెూమ్ గార్డ్స్/35 మొత్తం పోలీస్ అధికారులు సిబ్బంది 312 మంది అధికారులు సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు, మరియు సిఐలు సర్కిల్ పరిధిలో డిఎస్పిలు డివిజన్ పరిధిలో బందోబస్తు పర్యవేక్షణ చేస్తారని ఎస్పి మేడం గారు తెలిపారు. %జజ% కెమెరాలతో పర్యవేక్షణ ఉంటుంది అన్నారు. పౌరులు, ఓటర్లు నియమ నిబంధనలు పాటించాలి అని ఎస్పి గారు కోరారు. క్యూ లైనులో నిల్చొని ఓటు వెయ్యాలి. ఎన్నికల సిబ్బందికి ప్రతిఒక్కరూ సహకరించాలి. ఎవరూ తగాదాలు పెట్టుకోవద్దు, బయట ప్రచారం చేయవద్దు, సెల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ పరికరాలు పోలింగ్ బూత్ లోకి అనుమతి లేదు అని గ్రహించాలి అన్నారు. 163 %దీచీూ% సెక్షన్ (144సెక్షన్) అమలులో ఉన్నది, పోలింగ్ బూత్ వద్ద 100 మీటర్ల, 200 మీటర్ల పరిధిలో ఎన్నికల నియమావళి ప్రకారం ఆంక్షలు ఉంటాయి అన్నారు. ప్రతిఒక్కరూ బాధ్యతగా ఓటు వెయ్యాలి అన్నారు. పట్టభద్రులు, టీచర్లు పోలీసుల సలహాలు సూచనలు పాటించి ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి సహకరించాలని సూచించారు.

# ఇంటర్మీడియట్ పదో తరగతి పరీక్షలు పక్కడ్బందిగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లాలోఇంటర్మీడియట్, పదవతరగతి వార్షిక పరీక్షలు పకడ్బందీగా, ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కు తావివ్వకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మార్చి 5 నుండి 25 మార్చి వరకు ఇంటర్మీడియట్ మొదటి, రెండవ సంవత్సరం వార్షిక పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలో 38 కేంద్రాలలో ఈ పరీక్షలు నిర్వహిస్తామని, 8743 మంది మొదటి సంవత్సరం, 9726 మంది ద్వితీయ సంవత్సరం పరీక్షలు రాయనున్నారని తెలిపారు.ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు రాయవలసి వుంటుందని తెలిపారు. ఇందుకు 38 మంది చీఫ్ సూపరింటెండెంట్, 38 మంది డిపార్టుమెంటల్ అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు. రెండు ఫ్లయింగ్ స్క్వాడ్, 6 సీటింగ్ స్క్వాడ్ లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పదవ తరగతి వార్షిక పరీక్షలు జిల్లాలో 64 కేంద్రాల్లో 12,579 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని, ఇందులో 6127 మంది బాలురు, 6452 మంది బాలికలు పాల్గొన నున్నారనీ తెలిపారు. 16 వొకేషనల్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగి దాని తెలిపారు. ఐదుగురు రూట్ అధికారులు, 22 మంది కస్టోడియన్స్, 22 జాయింట్ కస్టోడయన్స్, 11 మంది సి సెంటర్ కస్టోడయాన్స్, 3 ఫ్లయింగ్ స్క్వాడ్, 12 సీటింగ్ స్క్వాడ్, 698 మంది ఇన్విజిలేటర్ లను నియమించడం జరిగిందని తెలిపారు. ఆయా పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు గ్రామీణ, ఇతర ప్రాంతాల నుండి పరీక్షల సమయానికి కేంద్రానికి చేరుకునేందుకు ఆయా సమయానికి బస్సులను ఆయా రూట్లలో నడపాలని తెలిపారు. పరీక్షల నిర్వహణ సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని విద్యుత్ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రతీ పరీక్ష కేంద్రంలో ఒక ఎఎన్ఎం లను అవసరమైన మందులతో నియమించాలని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో శానిటేషన్ కార్యక్రమాలు ప్రతీ రోజు నిర్వహించాలని మున్సిపల్, పంచాయతీ అధికారులను ఆదేశించారు. జవాబు పత్రాలను %దీచీూ% సిస్టమ్ ప్రకారం పోస్టాఫీసు లలో స్వీకరించాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి షేక్ సలాం, జిల్లా విద్య శాఖాధికారి రాజు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. చంద్ర శేఖర్, విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రావణ్ కుమార్, ఆర్టీసీ, పోస్టల్, ట్రెజరీ, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి ఉత్సవాలకు ముస్తాబైన తాండూర్ త్రీలింగ రామేశ్వరాలయం

(మొదటి పేజీ తరువాయి)

ప్రారంభం కానున్నాయి. మహా శివరాత్రి రోజున ఆలయంలో ఉదయం నుంచి అభిషేకాలు ,రాత్రి జాగరణ ,భజన కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈనెల 27న గురువారం సాయంత్రం ఆలయం చుట్టూ ఎడ్లబండ్ల ప్రదర్శన నిర్వహిస్తారు. ఈనెల 28న శుక్రవారం సాయంత్రం ఆలయం వద్ద వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. తెల్లవారుజామున రథోత్సవ కార్యక్రమం నిర్వహిస్తారు. మార్చి 1న శనివారం పూర్ణాహుతి కార్యక్రమం అనంతరం కీనీ మహారాజు గారి ప్రత్యేక సందేశం కార్యక్రమం ఉంటుంది. ఈ నాలుగు రోజుల పాటు జరిగే మహాశివరాత్రి ఉత్సవాలకు కామారెడ్డి, నిజామాబాద్, మెదక్ , హైదరాబాద్ , తదితర జిల్లాల కు చెందిన వేలాది మంది భక్తులు పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. మహాశివరాత్రి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్టు, ఆలయ దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలవకుండా అన్ని చర్యలు చేపట్టినట్టు ఆలయ కమిటీ అధ్యక్షుడు దత్తు తెలిపారు.

# ఆటలాడుకుంటూ వెళ్లి కుంటలో పడి ఇద్దరు చిన్నారుల మృతి

(మొదటి పేజీ తరువాయి)

జగన్నాథం శివ (10) కుంభ సంతోష్ (8) ఇద్దరూ ఇందిరానగర్ కాలేజీకి చెందినవారుగా గుర్తించారు. ఒకరు నాలుగో తరగతి మరొకరు రెండవ తరగతి చదువుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. సైకిల్ తొక్కుకుంటూ ఆడుకోవడానికి పల్లెవాన్ని కుంట వరకు వెళ్లగా ప్రమాదవశాత్తు కుంటలో పడి మృతి చెందారు అటువైపుగా వెళ్లిన కొందరు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వగా ఇద్దరు చిన్నారుల మృతదేహాలను చూసి బోరుణ కుటుంబ సభ్యులు విలపించారు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృత దేహాలను వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం జిజిహెచ్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు దేవునిపల్లి ఎస్ఐ రాజు తెలిపారు.

# డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

తహసీల్దార్ జనార్ధన్, ఎన్నికల విభాగం నాయబ్ తహసీల్దార్ అనీల్, తదితరులు పాల్గొన్నారు. జిల్లాలో జరుగనున్న ఏం.ఎల్.సి. పట్టభద్రుల నియోజక వర్గానికి 29 పోలింగ్ కేంద్రాలలో 16,410 మంది ఓటర్లు ఉండగా ఇందులో 11,616 పురుషులు, 4793 మంది స్త్రీలు, ఒక థర్డ్ జెండర్, ఉపాధ్యాయ నియోజక వర్గంలో 25 పోలింగ్ కేంద్రాల్లో 2011 మంది ఓటర్లు కాగా, ఇందులో 1307 మంది పురుషులు, 704 మంది స్త్రీలు తమ ఓటు హక్కు వినియోగించుకో నున్నారని కలెక్టర్ తెలిపారు. శాసన మండలి ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగిం చుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ ఎన్నికల నిర్వహణకు 48 మంది ప్రిసైడింగ్ అధికారులు, 48 మంది సహాయ ప్రిసైడింగ్ అధికారులు, 116 మంది ఒ.పి.ఒ. లను నియమించడం జరిగిందని తెలిపారు.

# సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలి

(మొదటి పేజీ తరువాయి)

సూచించారు. ఆయా జలాశయాలు, చెరువులలో అందుబాటులో ఉన్న నీటి నిల్వలు, ఎన్ని రోజుల వరకు తాగునీటి సరఫరా కోసం అవి సరిపోతాయి తదితర వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోని అన్ని నివాస ప్రాంతాలతో పాటు, అన్ని ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూల్స్, వసతి గృహాలకు రక్షిత మంచినీరు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, సబ్ కలెక్టర్ వికాస్ మహతో, అదనపు డీసీపీ బస్వారెడ్డి, జెడ్పి సీ.ఈ.ఓ సాయాగౌడ్, నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, డీపీఓ శ్రీనివాస్, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, జిల్లా మైనారిటీ అధికారిణి కృష్ణవేణి, కార్మికశాఖ అధికారి యోహాన్, ఏ.సీ.పీలు రాజావెంకట్ రెడ్డి, శ్రీనివాస్, వెంకటేశ్వర్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# గుర్తుతెలియని వాహనం ఢీకొని ఒకరి మృతి

**సూర్య రెంజల్**



గుర్తుతెలియని వాహనం ఢీకొని ఒకరు మృతిచెందగా,మరొకరికి గాయాలైనట్లు స్థానికుల సమాచారం. రెంజల్ మండలంలోని కందకుర్తి చెక్ పోస్ట్ సరిహద్దు ప్రాంతంలో మంగళవారం సాయంత్రం సమయంలో గుర్తు తెలియని వాహనం టీవీఎస్ చాంప్ వాహనానికి ఢీకొనడంతో ఒకరు పడి అక్కడికక్కడే మృతిచెందగా, మరొకరికి తీవ్ర గాయాలు అయినట్లు స్థానికులు తెలిపారు. రెంజల్ మండలంలోని సాటపూర్ గ్రామానికి చెందిన మద్నూర్ గంగారం(55) అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా, వాహనంపై ఉన్న మరో వ్యక్తికి తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు 108కు ఫోన్ చేసి వాహనంలో చికిత్స నిమిత్తం తరలించినట్లు తెలిపారు. మృతుడు ధర్మాబాద్ నుండి సాటపూర్ వైపు వస్తుండగా, సాటాపూర్ నుండి ధర్మబాద్ వైపు వెళ్తున్నటువంటి గుర్తుతెలియని వాహనం ఢీ కొన్నట్లు ఉందని సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు తెలిపారు. మృతుడి కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై సాయన్న పేర్కొన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బోధన్ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు.

# భర్త వేధింపులు భార్య ఆత్మహత్య..

**సూర్య- నవీపేట్:**



భర్త వేధింపులు భరించలేక భార్య పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకుందని ఎస్సై వినయ్ కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మెదక్ జిల్లా చేగుంట గ్రామానికి చెందిన బోదాస కీర్తి ని మండలంలోని ధర్మారం గ్రామానికి చెందిన బోదాసు వినోద్ కుమార్ కు కట్న కానుకలు ఇచ్చి ఘనంగా పెళ్లి జరిపించగా ఇద్దరు కుమారులు జన్మించారు. మళ్లీ అదనపు కట్నం కొరకు వేధించడంతో సంసారంలో గొడవలు జరిగాయి. ఇరు గ్రామాల పెద్దమనుషులు చాలా సార్లు మందలించిన వినోద్ కుమార్ ప్రవర్తనలో మార్పు రాకపోగా ఇతర మహిళతో అక్రమ సంబంధం పెట్టుకోవడం కళ్ళతో చూసిన కీర్తి మనస్థాపానికి గురై జీవితంపై విరక్తి చెందిన ఈనెల 21న పురుగుల మందు సేవించడంతో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందిందని ఆయన తెలిపారు. తల్లి సూర ఎల్లవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# తాళం వేసిన ఇంట్లో చోరీ

**సూర్య మాక్లూర్**

తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగిన ఘటన చోటుచేసుకుంది.మాక్లూర్ ఎస్ఐ రాజశేఖర్ కథనం ప్రకారం మండలంలోని వల్లాభపుర్ గ్రామంలో కొండూరు సాయమ్మ అనే మహిళ ఇంట్లో దుండగులు చోరికి పాల్పడ్డారు.ఇంట్లోంచి స్మార్ట్ టీవీని ఎత్తుకెళ్లి,బిర్వాని పగలగొట్టి వస్తువులను చిందరగా పడేశారు.బాధితురాలి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.



# గిట్టు బాటు కావడం లేదు

## - క్వారీ వద్ద టిప్పర్ యజమానుల ఆందోళన

**సూర్య బోధన్**



ఇసుక రవాణా గిట్టు బాటు కావడం లేదని, టిప్పర్‌లో ఇసుక నింపే ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ నిజామాబాద్ జిల్లా బోధన్ నియోజకవర్గంలోని సాలూర మండలం మందర్న ఇసుక క్వారీ వద్ద టిప్పర్ యజమానులు ఆందో ళన నిర్వహించారు. అధిక లోడుతో ఇసుక రవాణా చేస్తున్నారనే ఆరోపణలు రావడంతో రవాణా, రెవెన్యూ శాఖ అధికారులు చర్యలు తీసుకున్నారు.ఏడు క్యూబిక్ మీటర్ల ఇసుక మాత్రమే టిప్పర్ల లో నింపి రవాణా చేయాలని ఆదేశించారు. గతంలో 10 నుంచి 12 క్యూబిక్ మీటర్ల ఇసుక నింపి రవాణా చేసే వారు. ఇసుక నింపడానికి క్వారీ వద్ద రెవెన్యూ వారు గతంలో ఇరవై టన్నులకు 4800 డిడి తీసుకొనేవారు. ప్రస్తుతం రవాణా శాఖ అధికారుల సూచన మేరకు టిప్పర్‌ల సామర్థ్యాన్ని బట్టి రేటు నిర్ణయి ంచారు. ఏడు క్యూబిక్ మీటర్లకు 2500 రూపా యలు డిడి చెల్లించాలని రెవెన్యూ అధికా రులు నిర్ణయించారు. ప్రస్తుతం తగ్గిన సుమారు 5 క్యూబిక్ మీటర్ల ఇసుక నింపక పోయినప్పటికీ సొమ్ము చెల్లించాల్సి రావడం పట్ల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. టిప్పర్ లను నిలిపి వేశారు. టిప్పర్ నింపే ధర తగ్గించాలని పట్టుబట్టారు. ఇసుక నింపే ధర విషయంలో తమకు సంబంధంలేదని రెవెన్యూ శాఖ అధికారులు తెలిపారు. క్వారీ నిర్వాహకులకు సంబంధించిన అంశమని అన్నారు.

8,500 రూపాయలు చెల్లించేవారు. ప్రస్తుతం 7 క్యూబిక్ మీటర్‌ల ఇసుక నింపడానికి కూడా అంతే మొత్తం తీసు కోవడం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. టిప్పర్ నింపడానికి వసూలు చేస్తున్న మొత్తం తగ్గిం చాలని డిమాండ్ చేశారు.ఈ మేరకు మంగళ వారం క్వారీ వద్ద టిప్పర్ యజమానులు సమా వేశం నిర్వహించారు.

## 33 కెవి ఇంటర్ లింకింగ్ లైన్ పనులను పర్యవేక్షించిన కామారెడ్డి ఎస్ ఈ శ్రవణ్ కుమార్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి -1 సబ్ స్టేషన్ నుండి కాకతీయ నగర్ కాలనీ సబ్ స్టేషన్ వరకు నిర్మాణంలో ఉన్న 33 కెవి ఇంటర్ లింకింగ్ లైన్ పనులను కామారెడ్డి సూపరింటెంట్ ఇంజనీర్ శ్రవణ్ కుమార్ ప్రత్యక్షంగా పర్యవేక్షించారు.ఈ ఇంటర్ లింకింగ్ లైన్ పూర్తయిన తరువాత 33 కెవి చిన్న మల్లారెడ్డి ఫీడర్ పై ఉన్న ఓవర్‌లోడ్ సమస్య తగ్గి, హౌసింగ్ బోర్డ్ సబ్ స్టేషన్, నరసన్నపల్లి, చిన్న మల్లారెడ్డి, రాజంపేట సబ్ స్టేషన్ పరిధి లోని గ్రామాలకు మరింత స్థిరమైన విద్యుత్ సరఫరా అందుబాటులోకి వస్తుంది. అదనంగా, కాకతీయ నగర్ కాలనీ సబ్ స్టేషన్ పరిధిలో ప్రత్యా మ్నాయ విద్యుత్ సరఫరా ఏర్పాటుకు వీలు కలుగుతుంది.ఈ ప్రాజెక్టును వేగవంతంగా పూర్తి చేయాల్సిన అవసరాన్ని గుర్తించిన శ్రీ శ్రవణ్ కుమార్ , సంబంధిత %ూణజు% కామారెడ్డి టౌన్ మరియు ఏఈ కామారెడ్డి టౌన్-2 అధికారులను, పనులను ఒక్క వారం రోజుల్లోగా పూర్తి చేయాలని ఆదేశించారు.

## బాల్కొండ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆత్మీయ వీడ్కోలులి

**సూర్య బాల్కొండ**



బాల్కొండ మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాల్కొండ లో మంగళ వారం పదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ వీడ్కోలు సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల విద్యాధికారి బట్టు రాజేశ్వర్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు జీవితంలో తొలి మెట్టు అని క్రమశిక్షణతో విద్యా విలువలను, మెలకువలను ఉపాధ్యాయుల నుండి నేర్చుకోవాలని , కలలు కని వాటిని సాకారం చేసుకొని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు పది పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలు సాధిం చాలని ఆకాంక్షించారు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలనే లక్ష సాధనతో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. అలాగే తల్లిదండ్రుల ఆశాజ్యోతులు విద్యార్థులేనని వారి ఆశయాలను సాకారం చేయాల్సిన గురుతర బాధ్యత విద్యార్థులపై ఉందని అభిప్రాయపడ్డారు. విద్యార్థులు ఈ పాఠశాలకు ఏదో ఒకరోజు ముఖ్య అతిథిగా రావాలని అన్నారు.అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్ర మాలు చూపరులను ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో హైస్కూల్ ఇంచా ర్జ్ ప్రశాంత్ కుమార్ , ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### ఎస్ ఈ శ్రావణ్ కుమార్ కు విన్నపం

**సూర్య కామారెడ్డి టౌన్**



TGUEEU CITU కామారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విద్యుత్ ఉద్యోగుల సమస్యలు మరియు ఆర్టిజన్ కార్మికుల మరియు unmanned కార్మికుల సమస్యల పైన SE/op/ కామారెడ్డిఎస్ ఈ శ్రావణ్ కుమార్ ని కలిసి సమస్యల పైన చర్చించిన యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నలువాల స్వామి మరియు ఎస్పీడీసీఎల్ కంపెనీ అధ్యక్షులు సింగిరెడ్డి చంద్రారెడ్డి . ఆర్టిజన్ కార్మికుల డ్యూటీల విషయంలో కూడా పది డ్యూటీలు మాత్రమే వేయాలని లేనియెడల మా యొక్క కార్మికు లు 8 అవర్స్ డ్యూటీ చేయడానికి అయినా సిద్ధంగా ఉన్నారని SE శ్రావణ్ కుమార్ కి వివరించడం జరిగింది. ఈ విషయమై SE సానుకూ లంగా స్పందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్య క్షులు బి రవి మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్ లైన్ ఇన్స్పెక్టర్ మరియు కమిటీ సభ్యులు సునీల్ రవి తదితరులు పాల్గొన్నారు.

## కల్లు దుకాణం పై టాస్క్ ఫోర్స్ దాడులు.

**మోపాల్**



నిజామాబాద్ నగరంలోని కాంఠెశ్వర్ ప్రాంతంలోని కల్లు బట్టి పై దాడులు చేసినట్లు టాస్క్ ఫోర్స్ ఇన్సపెక్టర్ అంజయ్య పేర్కొన్నా రు. మూడవ పోలీస్ పరిధి లోని కాంఠె శ్వర్ కల్లు డిపోలో వెయ్యి లీటర్ల నాసి రకం కల్లును గుర్తించి సీజ్ చేసామని చె ప్పారు. అనంతరం డిపో నిర్వహికుడు బందారు రవి గౌడ్ అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## మండలంలో కొనసాగుతున్న బీపీ షుగర్ పరీక్షలు

**సూర్య- బిక్కనూర్**



ఎన్ సి డి కార్యక్రమంలో భాగంగా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మధుమేహం, రక్త పోటు, క్యాన్సర్ ఇతర వ్యాధుల గుర్తింపు ప్రక్రియలో భాగంగా మంగళవారం మండలంలోని అన్ని ఆరోగ్య ఉప కేంద్రాలలో నిర్ధారణ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని ఆరోగ్య ఉప కేంద్రాలను మండల వైద్యాధికారి దివ్య సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ 30 సంవత్సరాల పైబడిన వారికి మండలంలోని ఆరోగ్య ఉప కేంద్రాలలో ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, మండల ప్రజలు వైద్య సిబ్బందికి పూర్తి సహకారం అందించాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ఆదేశాల మేరకు 40 రోజుల్లో 30 సంవత్సరాల పైబడిన ప్రతి ఒక్కరికి బీపీ,షుగర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ, ఏఎన్ఎంలు హేమలత, మాధవి, రేణుక, యాదమ్మ, మంజుల ఆశా కార్యకర్తలు ఉన్నారు.

## 18 ఏళ్ల లోపు పిల్లలకు కల్లు విక్రయించిన దుకాణంలో కనిపించిన యజమానులపై కేసులు నమోదు ఎ ఎస్ పి చైతన్య రెడ్డి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి పట్టణంలోని కల్లు దుకానాలలో 18 ఏళ్లలోపు పిల్లల కు కల్లు విక్రయించిన పరిసర ప్రాంతాలలో కనిపించిన యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎఎస్పీ చైతన్య రెడ్డి హెచ్చరించారు. మంగళవారం స్థానిక ఎఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కల్లు కాంపౌండ్ దుకాణాల యజమానులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి కల్లు దుకాణంలో కనీసం 6 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే 18 ఏళ్ల వయసులోపు పిల్లలకు కల్లు దుకాణాలలో కల్లు విక్రయించిన కల్లు దుకాణంలో ఉన్న యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కల్లు కాంపౌండ్లలో చిన్నపిల్లలు కనబడితే దుకాణ యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సమావేశంలో కామారెడ్డి పట్టణంతోపాటు మండలంలోని కల్లు దుకాణాల నిర్వహకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థికీ మద్దతుగా ప్రచారం

**సూర్య మాక్లూర్**



ఉమ్మడి నిజామాబాద్, మెదక్,కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల పట్టాభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఉట్కూరి నరేందర్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ మాక్లూర్ లో శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు విస్తృత ప్రచారం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రవి ప్రకాష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేశ్వర్ రావు,విండో చైర్మెన్ అశోక్,మండల యూత్ అధ్యక్షుడు వినోద్,రవీందర్,మధుకర్,పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థికి మీ ఓటు వేసి భారీమెజారిటీతో గెలిపించాలి

### -మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర నారాగౌడ్

**సూర్య లింగంపేట్**



మీ మొదటి ప్రాధాన్యత ఓటు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి వుట్కూరి నరేందర్ రెడ్డికి వేసి బారీమెజర్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర నారాగౌడ్ పట్టభద్రులను అభ్యర్థించారు. మంగళవారం ఆయన లింగంపేట్ మండల కేంద్రంలో పట్టభద్రుల ఇంటి వద్దకు వెళ్లి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వారికి వివరించారు.అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నుండి 55 వేల ఉద్యోగాలను భర్తీ చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ నగేష్,మండల యూత్ అధ్యక్షులు సుప్పాల రాజు,కాంగ్రెస్ నాయకులు సంగయ్య,జీవన్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## దిగజారుడు మాటలు మాట్లాడుతున్న బండి సంజయ్

**సూర్య మోపాల్**



కేంద్ర మంత్రి బండి సంజయ్ దిగజారుడు మాటలు మాట్లాడు తున్నారని ఎ సీ సీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ వాఖ్య నించారు. మంగళవారం మీడి యతో మాట్లా డుతూ రాజకీయాలతో క్రికెట్ ముడిపెట్టడం సరికాదని సూసించారు. రాష్ట్రంలో బండి సంజయ్ మత విద్వేశలు రెచ్చ కొట్టెందుకు కంకణం కట్టు కున్నారని ద్వాజ మెత్తారు. కేంద్ర మంత్రి హెూదాలో ఉండి మతపరమైన రెచ్చ గొట్టే వాఖ్యలు చేయ డం సరి కాదన్నారు బీజేపీ కి కేవలం ఎన్నికల సమయంలోనే హిందుత్వం గుర్తుకు వస్తుందని ఇద్దేవా చేశారు.

## మండలంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల విస్తృత ప్రచారం

**సూర్య- బిక్కనూర్**



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార చివరి రోజు మంగళవారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి మద్దతుగా మండలంలోని అన్ని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పట్టభద్రుల వద్దకు వెళ్లి పార్టీ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. మండల కేంద్రంలో నిర్వహించిన ఎమ్మెల్సీ ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కోటాన్ స్వామి, పార్టీ సీనియర్ నాయకులు నర్మల రామచంద్రం, యూత్ కాంగ్రెస్ నాయకుడు ద్యాగల కిరణ్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో నిరుద్యోగులకు, ఉదపాధ్యాయులకు భరోసా లేదు

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ఉమ్మడి నిజామాబాదు, కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా కంఠేశ్వర్ లోని మార్కండేయ పద్మశాలి సంఘం భావనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో లిఅర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు గత ప్రభుత్వం యావత్ తెలంగాణ ప్రజలను మోసం చేసిందని కాంగ్రెస్ కు అధికారం కట్టబెడితే కాంగ్రెస్ పాలనలో కూడా తెలంగాణ ప్రజలకు అదే అన్యాయం జరుగుతుందన్నారు. ముఖ్యంగా నిరుద్యోగులకు మరియు ఉపాధ్యాయులకు వారి సమస్యలకు భరోసా లేకుండా పోయిందన్నారు. నిరుద్యోగులను నిండా ముంచిన కెసిఆర్ కి ఏ



గతి పట్టిందో రేవంత్ కు అదే గతి పడుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తానన్న నిరుద్యోగులకు ఏడాదికి 2 లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి 4వేలు, విద్య భరోసా గ్యారంటీ, ఆడబిడ్డలకు ఉచిత ఎలక్ట్రికల్ స్కూటీలు, విద్యార్థులకు ఫీ రియంబర్స్మెంట్ 6 వేల కోట్ల పైగా ఉన్న బకాయిలు విడుదల చేసేవరకు బిజెపి పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విడిచిపెట్టదు అని హెచ్చరించారు. నిరుద్యోగులు, ఉపాధ్యాయులు, మేధావులు ఆలోచించి ఓటేయ్యాలన్నారు మళ్ళీ కాంగ్రెస్ ను నమ్మి మోసపోయి గోస పడొద్దు అని విజ్ఞప్తి చేసారు. నిరుద్యోగులకు, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం మేడలు వంచి అమలుచేపించాలంటే మండలిలో ప్రశ్నించే గొంతుకలైన బిజెపి అభ్యర్థులు మల్కా కొమురయ్య గారికి,అంజిరెడ్డి గారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మీనారాయణ, మండల అధ్యక్షులు ఆనంద్ రావు , బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ఎమ్మెల్సీ ఉట్కూరు నరేందర్ రెడ్డిని గెలిపించండి

**- బార్ కౌన్సిల్ సమావేశంలో ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి పట్టణంలో ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతోంది. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మంగళవారం నాడు కామారెడ్డి పట్టణంలోని బార్ కౌన్సిల్ అసోసియేషన్ వారితో సమావేశం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్యే అభ్యర్థి ఫుట్కూరి నరేందర్ రెడ్డికి తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా షబ్బీర్ అలీ గారు మాట్లాడుతూన్యాయవాదుల సంరక్షణ చట్టం కోసం ప్రయత్నం చేస్తాం న్యాయవాదుల సంరక్షణ కొరకు ప్రత్యేకంగా మీ గళం వినిపించడానికి శాసనమండలిలో కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థికి పట్టభద్రులైన న్యాయ వాదులు కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపి గెలిపిస్తే, మీ తరఫున ప్రభుత్వంతో కలిసి మీ సమస్యలను పరిష్కరిస్తాడని హామీ ఇస్తున్న అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కార్యదర్శులు ఇతర సభ్యులు తదితరులు సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



ఎమ్మెల్సీ ఎన్నికల పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మంగళవారం పరిశీలించారు. ఎన్నికల నిర్వహణ విధులు కేటాయించబడిన ఉద్యోగులు ఎమ్మెల్సీ పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికల్లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు వీలుగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఎన్.ఐ.సీ హాల్ లో ఓటరు ఫెసిలిటేషన్ సెంటర్ ను ఏర్పాటు చేశారు. ఈ మేరకు కలెక్టర్ ఫెసిలిటేషన్ సెంటర్ ను సందర్శించి పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను నిర్వహిస్తున్న తీరును నిశితంగా పరిశీలన జరిపారు. ఫెసిలిటేషన్ సెంటర్ వద్ద పోలీసు బందోబస్తు, భద్రతా ఏర్పాట్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా, ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా పక్కాగా వ్యవహరించాలని పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను నిర్వహిస్తున్న సిబ్బందికి సూచించారు. పోస్టల్ బ్యాలెట్ కోసం 255 మంది దరఖాస్తు చేసుకోగా, ఉదయం 11 గంటల సమయానికి ఎంతమంది ఓటు హక్కును వినియోగించుకున్నారు అనే వివరాలు అడిగి తెలుసుకున్నారు. పూర్తి పారదర్శకంగా, గోప్యతను పాటిస్తూ పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. కాగా, కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఉదయం 8.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ కొనసాగింది.

## పలువురు పట్టభద్రులతో చరవాణిలో మాట్లాడిన ఎమ్మెల్యే మదన్ మోహన్

**- కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించాలి**

**- మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ**

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎల్లారెడ్డి మండలంలోని మాచాపూర్ గ్రామం లో ఎమ్మెల్సీ పట్టభద్రుల గడపగడపకు ప్రచారం లో మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ.మంగళా వారం మాట్లాడారు ఈ సందర్భంగా ఎల్లారెడ్డి శాసనసభ్యులు ఎమ్మెల్యే మదన్ మోహన్ పలువురు పట్టభద్రులతో చరవాణిలో మాట్లాడుతూ.. (ఆల్ఫోర్స్) ఫూట్కూరి నరేందర్ రెడ్డి ని మొదటి (1) ప్రాధాన్యతగా అమూల్యమైన ఓటు వేయాలని నరేందర్ రెడ్డి విద్యావేత్త, ఎంతో మంది పేద విద్యార్థులకు ఉచితంగా విద్య నందించిన నరేందర్ రెడ్డిని ప్రోత్సహించాలని, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి (అల్ఫోర్స్) ఫూట్కూరి నరేందర్ రెడ్డి నీ సీరియల్ నెంబర్ రెండవి మొదటి (1) ప్రాధాన్యతగా మీ అమూల్యమైన ఓటు వేసి అత్యంత భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు యండి.యాసిన్, మాజీ సర్పంచ్ నారా గౌడ్, దాసరి సుధాకర్, నర్సింహా రెడ్డి అనుపకోళ్ల లక్ష్మీకాంతం, యాదయ్య, రవి, ఆర్ల దేవదాస్, కుర్మ రవి,కుర్మ భాగయ్య, భైరం విజయరావు, బెస్త సాయిలు,అమృత్ రావు తదితరులున్నారు .

## మల్లికార్జున స్వామికి గంగ బోనం సమర్పణ

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని తిప్పాపూర్ అటవీ ప్రాంతంలో ఉన్న మల్లికార్జున స్వామి ఆలయ వార్షికోత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాలలో భాగంగా తొలి రోజు ఆలయంలో గణపతి పూజ, ఇతర ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గ్రామ యాదవ సంఘం ఆధ్వర్యంలో గంగ బోనం సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామం నుండి డప్పు చప్పుల మధ్య, మహిళలు మంగళహారతులతో గంగ బోనాన్ని ర్యాలీగా ఆలయానికి తీసుకువెళ్లి స్వామివారికి సమర్పించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు భంగం కలిగించిన వ్యక్తి బైండోవర్

**సూర్య,లింగంపేట్**



శాంతి భద్రతలకు భంగం కలిగించిన వ్యక్తిని మంగళవారం లింగంపేట్ తహసిల్దార్ ముందు బైండోవర్ చేసినట్లు లింగంపేట్ పోలీస్ స్టేషన్ ఎస్,హెచ్,ఓ అధికారి తెలిపారు.ఆయన తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి లింగంపేట్ మండలంలోని భవానిపేట్ గ్రామానికి చెందిన దర్శనం ఈశ్వర్ అనే వ్యక్తి కారణం లేకుండా సోమవారం రాత్రి పదే పదే 100 కాల్ కు ఫోన్ చేసి పోలీస్ విధులకు ఆటంకం కలిగించాడన్నారు. అట్టి వ్యక్తిపై కేసు నమోదు చేసి లింగంపేట్ తహసిల్దార్ నరేందర్ ముందు బైండోవర్ చేసామన్నారు.

## బిజెపి అభ్యర్థి అంజిరెడ్డిని గెలిపించాలని ప్రచారం

**సూర్య- నవీపేట్**

మండల కేంద్రంలో మంగళవారం భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థి అంజిరెడ్డిని గెలిపించాలని బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు పిల్లి శ్రీకాంత్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. నిరుద్యోగుల పక్షాన నిలబడి, 37 జీవో మీద అనేక పోరాటాలు చేసి కొట్లాడి జైలుకు వెళ్ళింది బిజెపి అని. నిరుద్యోగులు, ఉద్యోగులు అన్ని వర్గాల వారు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని శాసనమండలిలో వారిపక్షాన మాట్లాడే నాయకుడు లేకుండా పోయారని, ప్రశ్నించే నాయకుడిని గెలిపించాలని. పట్టభద్రులు తమ ఆలోచన శక్తితో మార్పు దిశగా ప్రయత్నం చేస్తూ బిజెపి అభ్యర్థి అంజి రెడ్డికి మీ అమూల్యమైన మొదటి ప్రాధాన్యత ఓటును సీరియల్ నెంబర్ 1కి వేసి గెలిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రాజేందర్ గౌడ్, గంగోని రాము, బునది ప్రవీణ్, అరవింద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## గ్రామాల్లో త్రాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలి

**- డిఆర్డిఓ పిడి సురేందర్**

**సూర్య,లింగంపేట్**

గ్రామాల్లో త్రాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని డిఆర్డిఓ పిడి సురేందర్ అధికారులకు ఆదేశించారు.ఆయన మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు,ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు, టెక్నికల్ అసిస్టెంట్లకు సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి కూలీల శాతం పెంచి కూలీలకు పనులు కల్పించాలన్నారు.ఇంటి టాక్స్ లు 100 శాతం వసూలు చేయాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు.గ్రామాల్లో ఎప్పటి కప్పుడు మురికి కాలువలు శుభ్రం చేయించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరేష్, ఎంపీఓ మలహరి,ఏపీవో నరేందర్,ఈసీ ముస్తాల పెద్ద రాజు,టెక్నికల్ అసిస్టెంట్లు గణేష్,అమర్, వినోద్,వివిధ గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఉపాదిహామి క్షేత్రస్థాయికులు పాల్గొన్నారు.



## విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థానాల్లో ఉండాలన్నారు

**- ఇంటర్మీడియట్ నోడల్ అధికారి షేక్ సలాం**

**సూర్య కామారెడ్డి టౌన్**

కామారెడ్డి పట్టణంలోని లక్ష్మీదేవి గార్డెన్స్ లో వశిష్ఠ విద్యాసంస్థల కళాశాల వార్షికోత్సవం అంగరంగ వైభవంగా సాగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉన్న ఇంటర్ కళాశాల జిల్లా నోడల్ ఆఫీసర్ షేక్ సలాం మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి వశిష్టా కళాశాలల డైరెక్టర్లు ఆర్. హరిస్మరణ్రెడ్డి, ఏ. జనార్దన్ రెడ్డి, కే. అశోక్ రావు, ఏ. పెంటయ్య, బి . బాలాజీ రావు, %×%. రాజేశ్వరరావు, శ్రీనివాస్, నాగరాజు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ అనిల్ రెడ్డి, ఇంటర్ కళాశాల ప్రిన్సిపల్ రాజు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# అక్రమంగా తొలగించిన బిక్నూర్ టోల్ ప్లాజా కార్మికులను పనిలోకి తీసుకోవాలి

## - సిఐటియు డిమాండ్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లాలోనిబిక్నూర్ టోల్ ప్లాజా కార్మికులకు న్యాయం జరిగే వరకు పోరాటం తప్పదు అని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం రోజున ఏసీఎల్ లేబర్ కమిషనర్ గారికి లెటర్ ఇవ్వడం జరిగింది. బిక్నూర్ టోల్ ప్లాజాలో పనిచేస్తున్న 77 మంది కార్మికులకు సంబంధించి విధుల్లోకి తీసుకోవాలని అందులో కొంతమందిని విధుల్లోకి తీసుకొని 38 మందిని మాత్రమే తొలగించడం ఇది విరుద్ధం %వజూట వంఱ% గత తొమ్మిది ఏళ్లుగా అమలవుతుంది కొత్తగా వచ్చిన తాడేపల్లిగూడెం నుంచి టి పి ఆర్ కంపెనీ నుండి మధ్యవర్తి కాంట్రాక్టర్ గా భోగేశ్వరరావు వచ్చినాడు ఇక్కడ ప్రకాష్ మేనేజర్ గా ఉన్నాడు. ఇతను కార్మికులను అనేక ఇబ్బందులు గురి చేస్తున్నారని వారు ఆరోపించారు. ఆయన పోలీస్ కేసులు పెట్టించి టోల్ ప్లాజా వద్ద అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నాడని అన్నారు. 144



సెక్షన్ పెట్టి కార్మికులపై అక్రమ కేసులు బనాయిస్తూ వారి డ్యూటీలోకి తీసుకోకుండా వారి కుటుంబాలను రోడ్డుపాలన చేసినారూ అలాగే స్థానికులైన ప్రజలకు టోల్ ప్లాజా నుండి పోకుండా టోల్ ప్లాజా వద్ద ప్రజలను ఇబ్బంది పెడుతున్నాడు స్థానికులు అవసరం నిమిత్తం బిక్నుర్ దాటాలంటే టోల్ ప్లాజా వద్ద జరుగుతున్న అక్రమాలకు భయపడుతున్నారు. దీనిలో కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు కలగజేసుకొని ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఇప్పటికైనా న్యాయం చేయాలి స్థానిక నాయకులు కార్మికులకు అన్యాయం చేస్తున్నారు.. ఇది సరైన పద్ధతి కాదు దీని రాజకీయపరంగా కాకుండా కేవలం కార్మికుల సమస్యగా చూడాలని దీంట్లో రాజకీయ పార్టీల ప్రమేయము ఉండవద్దని కార్మికుల కుటుంబాలు బజార్లులో పడుతున్నాయని కార్మికుల కుటుంబాల పొట్ట కొట్టద్దని ఈ సందర్భగా వారుతెలి యజేశారు. ఇప్పటికైనా టోల్ ప్లాజా యజమాన్యం మధ్యవర్తితో కాకుండా నేరుగా వచ్చి స్థానిక ప్రజలకు కార్మికులకు న్యాయం జరిగే విధంగా చూడాలని తాడేపల్లిగూడెం నుంచి వచ్చిన భోగేశ్వర్ వ్యతిరేకంగా టోల్ ప్లాజా అరాచకాలు ప్రజలకు తెలిసి విధంగా లేనిపక్షంలో మండల స్థానిక ప్రజలను కార్మికులను ఐక్యం చేసి సిఐటియు గా పోరాటం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు %ు% రాజనర్సు సీఐటీయూ జిల్ల నాయకులు టోల్ ప్లాజా నాయకులు..%ు% నర్సాగౌడ్. %ఎ% రాజశేఖర్. జి ప్రభాకర్. %అ% రాజు పి నరేష్.పనస నరేష్. తదితరులు పాల్గొన్నారు.

## వృత్తి నైపుణ్యాలతోనే మెరుగైన ఉపాధి,ఉద్యోగ అవకాశాలు

**- డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే విజయ్ కుమార్**

**సూర్య కామారెడ్డి టౌన్**



ప్రభుత్వ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల,కామారెడ్డి లో మంగళవారం రోజున బి బి ఏ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు రిటైల్ ఆపరేషన్ పై ఒకరోజు ఓరియంటేషన్ ప్రోగ్రాం ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. విజయ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ఈ కార్యక్రమం ద్వారా వృత్తినైపుణ్యాలు సంబంధించిన టువంటి వివిధ అంశాలు నేర్చుకుంటారని విద్యార్థులు చదువుతోపాటు వృత్తి నైపుణ్యాలు పెంపొందించుకుంటే మెరుగైన ఉపాధి,ఉద్యోగ అవకాశాలు సాధించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన చందా వద్దే %=ూూజ×%( రిటేలర్స్ అసోసియేషన్ స్కిల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా) విద్యార్థులకు వివిధ అంశాలను బోధిస్తూ వారి సందేహాలను నివృత్తి చేశారు వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే.కిష్టయ్య మాట్లాడుతూ వృత్తి నైపుణ్యాలు ఒక వ్యక్తి ఉద్యోగం పొందటానికి మరియు పరిపూర్ణత సాధించడానికి సహాయపడతాయని, విద్యార్థులు ఉద్యోగం పొందటానికి ఖచ్చితమైన నైపుణ్యాలతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. అనంతరం ముఖ్య అతిథిగా హాజరైన చందా వద్దెను కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు శాలువా మెమొంటోతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ జి. శ్రీనివాసరావు, ఎస్. కవిత, ఏం. విజయ్ కుమార్ పి. మీరాబాయి తదితరులుపాల్గొన్నారు.

## ఘనంగా సైన్స్ ఫెస్ట్ ఉత్సవాలు

**- పాఠశాల సిబ్బందిని అభినందించిన డీఈవో**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి మండలంలోని గర్గుల్ గ్రామంలో జిల్లా పరిషత్ హైస్కూల్లో సైన్స్ ఫెస్ట్ సెలబ్రేషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కామారెడ్డి డిఇఓ రాజు, ఎంఈఓ, ప్రధానోపాధ్యాయులు ఎల్లయ్య హాజరయ్యారు, ఈ సందర్భంగా డిఇఓ రాజు మాట్లాడుతూ గర్గుల్ జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలో సైన్స్ ఫెస్ట్ సెలబ్రేషన్ నిర్వహించడం జరిగిందని,చాలా ఆనందంగా ఉందని, చాలా అద్భుతమైన ప్రదర్శనలు ప్రాజెక్టులు చూయించడం జరిగింది, ఇంత చక్కటి సైన్స్ ఫెయిర్ చేసినందుకు పాఠశాల ఉపాధ్యాయ తరఫున విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నాను అన్నారు. అంతేకాకుండా పాఠశాలలో 45 నిమిషాలకు ఒకసారి అన్ని క్లాసులకు బెల్లు వినిపించే విధంగా చేసిన ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు బాల గంగాధర్ ను అభినందించారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్లయ్య, జిల్లా సైన్స్ అధికారి సిద్ధిరామిరెడ్డి, ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు బాలగంగాధర్, బయో సైన్స్ ఉపాధ్యాయులు సుస్మిత, దయానంద్, గణిత శాస్త్రం ఉపాధ్యాయులు వీరబ్రహ్మం, హిందీ పండితులు శ్యామ్ ఇతర ఉపాధ్యాయులు వివిధ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.





## బిజెపి గ్రాడ్యుయేట్ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి నీ ,భారీ మెజార్టీతో గెలిపించాలి

**- బిజెపి మండల పట్టణ అధ్యక్షులు పెద్దడ్ల నర్సింలు ,రాజేష్,**

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో గ్రాడ్యుయేట్ , టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు రాజేష్ ఆధ్వర్యంలో పేలల రాములు, మాజీ అధ్యక్షుడు ఎస్ ఎన్ రెడ్డి ఎల్లారెడ్డి పట్టణ కేంద్రం తో టి వివిధ గ్రామాలలో శివాపూర్, బిక్కనూర్, లక్ష్మపూర్, జానకంపల్లితాండ లలో విస్తృతంగా బిజెపి నాయకులు ప్రచారం నిర్వహించారు అనంతరం బిజెపి పట్టణ అధ్యక్షుడు రాజేష్, మండల అధ్యక్షుడు పెద్దడ్ల నరసింహులు,లు మాట్లాడుతూ తమ మొదటి ప్రాధాన్యత ఓటు బిజెపి గ్రాడ్యుయేట్ అభ్యర్థి చిన్నమలై అంజిరెడ్డి నీ, టీచర్స్ అభ్యర్థి మల్కా కొమురయ్య ను తమ ఓటును ఇవ్వవలసిందిగా ఉపాధ్యాయులను , గ్రాడ్యు వేట్ ఓటర్లను కోరారు ఈ కార్యక్రమంలో , ప్రధాన కార్యదర్శి పికె నరేష్, మాజీ ఎంపీపీ నక్క గంగాధర్ ,మాజీ అధ్యక్షుడు యస్ యస్ రెడ్డి , భారతీయ జనతా యువ మోర్చా అధ్యక్షులు శంకర్, ఉపాధ్యక్షులు రాములు, మర్రి బాలయ్య, మండల నాయకులు అశోక్, భారతీయ జనతా యువమోర్చా నాయకులూ గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రికి ముస్తాబైన శివాలయాలు

**సూర్య రెంజల్**



మహా శివుడికి ఎంతో ఇష్టమైన మహాశివరాత్రి నేడు ఉండడంతో మండలం లోని శివాలయాలను సుందరంగా ముస్తాబు చేసి, విద్యుత్ దీపాలంకరణ లతో అంగరంగ వైభవంగా సిద్ధం చేశారు. పరమేశ్వరుడికి మగ మాసంలో వచ్చే శివరాత్రి రోజున లింగోద్భవన శివరాత్రి నిర్వహిస్తారు. శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉపవాస దీక్షను చేపడుతూ, జాగరణ చేసేందుకు అలయాలతో వద్ద ఏర్పాటు చేపట్టారు. ఉపవాస దీక్షను పురస్కరించుకుని మొలసటి రోజు ఆలయాల వద్ద అన్న ప్రసాదరణ కార్యక్రమాలను భక్తుల సౌకర్యార్థం మేరకు ఏర్పాటు చేస్తారు. ఆలయాలలో మరియు పరిసరాలు ప్రాంతాల వద్ద భక్తులతో సందడి వాతావరణం నెలకొంటుంది.

## మహా కుంభమేళలో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు

**సూర్య- బిక్కనూర్**



ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని ప్రయాగ్ రాజ్ ప్రాంతంలో కొనసాగుతున్న మహా కుంభ మేళకు మంగళవారం సర్పంచుల ఫోరం మాజీ కార్యదర్శి, మండలంలోని ఇసన్నపల్లి గ్రామ మాజీ సర్పంచ్ గుడిసె రాములు ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు పుణ్య స్నానాలు ఆచరించారు. ఈ సందర్భంగా గుడిసె రాములు మాట్లాడుతూ మహా కుంభమేళాలో పాల్గొనడం తన పూర్వజన్మ అదృష్టమని, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం మహా కుంభమేళకు వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకల సౌకర్యాలు కల్పించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు



## కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలంటూ ప్రచారం

**సూర్య రెంజల్**

పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలంటూ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రచారాన్ని నిర్వహించారు. మంగళవారం రెంజల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్నటువంటి మెదక్-నిజామాబాద్- కరీంనగర్- అదిలాబాద్ పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపించాలంటూ ప్రచారాన్ని నిర్వహిస్తూ, ఓటు హక్కు కలిగి ఉన్న పట్టభద్రులను కలిసి ఓటు వేయాలంటూ కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నాగభూషణ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాయిబాబా గౌడ్, డైరెక్టర్ శ్రీను, నాయకులు సాయిలు,అనిల్,సాయ గౌడ్,సల్మాన్, శరత్, తదితరులు ఉన్నారు.

## జిల్లా పరిషత్ పాఠశాలలో ఆకట్టుకున్న సైన్స్ మేళా..

**సూర్య బీర్కూర్**

బీర్కూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం రోజు సి.వి. రామన్ జయంతి సందర్భంగా సైన్స్ మేళాను నిర్వహించారు. ఈ మేళాను మండల విద్యాధికారి వెంకన్న ప్రారంభించారు. ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థులలో దాగి ఉన్న సాంకేతిక నైపుణ్యాన్ని పరికరాల ద్వారా ప్రదర్శించారు. విద్యార్థులు అనేక పరికరాల ద్వారా ప్రదర్శన చేసి వాటి ఉపయోగాన్ని తెలియజేశారు. రోడ్డు ప్రమాదాల గురించి మరియు సోలార్ ద్వారా అందించే విద్యుత్తును పరికరాల ద్వారా తెలియజేశారు. మండల విద్యాధికారి వెంకన్న మాట్లాడుతూ మండలంలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాల పిల్లలు ప్రదర్శించినటువంటి పరికరాలు ఎంతో అబ్బుర పరిచాయని పిల్లల్లో దాగి ఉన్నటువంటి నైపుణ్యాన్ని వెలికి తీయడమే ముఖ్య ఉద్దేశంగా మేళాను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆయన వెంట పాఠశాల ఉపాధ్యాయులు శివరాం, రాధాకృష్ణ, క్యాకయ్య, రవంతి, జయశ్రీ, తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ కళాశాలలో వీడ్కోలు సంబరాలు నిర్వహణ..

**సూర్య. బీర్కూర్ .**

బీర్కూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం రోజు వీడ్కోలు సంబరాలను నిర్వహించారు. ప్రథమ సంవత్సరం విద్యార్థులు రెండవ సంవత్సరం విద్యార్థులకు వీడ్కోలు ను ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు నిర్దిష్ట లక్ష్యాన్ని ఎంచుకొని రాబోవు పరీక్షల్లో కళాశాలకు మంచి పేరు తీసుకువచ్చి తల్లిదండ్రులకు మరియు ఉపాధ్యాయులకు గుర్తింపు వచ్చే విధంగా ముందుకు సాగాలని అన్నారు. విద్యార్థులు చేసినటువంటి నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ధైర్యంగా పోరాడి విజయం సాధించాలి

**- ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైలర్ స్పీకర్ రమేష్ చైతన్య..**

**సూర్య రాజంపేట**

రాజంపేట కస్తూర్బా గాంధీ విద్యాలయంలో విద్యార్థులను ఉద్దేశించి జీవితంలో లక్ష్యాలు మరియు సవాళ్లు అనే అంశంపై ఆయన మాట్లాడారు సమస్యలనేవి ప్రతి ఒక్కరికి ఉంటాయని కానీ అవి మనం ఎలా స్వీకరిస్తాం అనే దాని పైన మన విజయం ఆధారపడి ఉంటుందని అంతేగాని భయపడి ఆత్మహత్యలకు పాల్పడితే ఇటు కన్నవారికి అటు సమాజానికి తీరని నష్టం జరుగుతుందని సూచించారు. చిన్న చిన్న సమస్యలకే భయపడి యువతి యువకులు ఆత్మహత్యలు చేసుకోవడం చాలా దురదృష్టకరం అని,ఈ ప్రపంచంలో సమస్యల తోనే ఎన్నో కొత్త కొత్త ఆవిష్కరణలు జరిగాయని, సమస్యలే కొత్త కొత్త ఆవిష్కరణలకు మూలమని అందుకే సమస్య



వచ్చినప్పుడు కుంగిపోకుండా వాటిని సానుకూల దృక్పథంతో చూసి సరైన పరిష్కారాల దిశగా ఆలోచించినప్పుడే విజయం వరిస్తుందని ఆయన అన్నారు రెండు చేతులు రెండు కాళ్లు లేకపోయినప్పటికీ నిక్ వూజిసిక్ ఎన్నో అవమానాలు కష్టాలను దాటుకొని ఇప్పుడు ప్రపంచంలో ఒక బెస్ట్ మోటివేషన్ స్పీకర్ గా ఉండడంతో పాటు, స్విమ్మింగ్, గోల్ఫ్, బ్యాడ్మింటన్ లో కూడా ప్రావీణ్యం సంపాదించాడని ఉదాహరించారు అలాగే చిన్నతనంలోనే పోలియో వచ్చి ఆరు సంవత్సరాల వరకు లేవ లేనటువంటి స్థితిలో ఉన్న నటువంటి విల్మా గ్లోడియం రూడాల్ఫ్ అనే మహిళ ప్రపంచంలోనే వేగవంతమైన పరుగుల రాణిగా ఒలంపిక్స్ లో నాలుగు బంగారు పతకాలు సాధించి చరిత్ర సృష్టించిందని గుర్తు చేశారు . కావున మన మనసును ఆ విధంగా సకారాత్మక దృష్టి వైపు మళ్ళించి మంచి అలవాట్లను, క్రమశిక్షణ కలవరించుకొని దేశంలో మంచి పౌరులుగా ఎదిగి సమాజంలో మంచి గుర్తింపు సాధించాలని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారిని శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.



## వంట చేస్తున్న వ్యక్తులు పరిశుభ్రత పాటించాలి అవగాహన కార్యక్రమం

**సూర్య రాజంపేట**

వంట చేస్తున్న వ్యక్తులు పరిసరాల పరిశుభ్రత పాటించాల్సిన అవసరాన్ని జల్ జీవన్ అండ్ ఉమెన్ ఎంపవర్మెంట్ సొసైటీ సంస్థ డైరెక్టర్ వెంకటలక్ష్మి ప్రస్తావించారు. కామారెడ్డి జిల్లా రాజంపేట కేజీబీవీ రెసిడెన్షియల్ పాఠశాలలో న్యూట్రిషన్, ఫుడ్ సేఫ్టీ, మరియు హెల్తీ ఫుడ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వెంకటలక్ష్మి మాట్లాడుతూ, వంట చేస్తున్న వ్యక్తులు పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని, ఎప్పటికప్పుడు తాజా కూరగాయలతోనే వంట చేయాలని సూచించారు. వంట చేస్తూ ఉంటే చేతి గ్లావ్జులు, నోటి మాస్కులు, హెడ్ క్యాప్స్ వాడటం ద్వారా విద్యార్థుల ఆరోగ్యం రక్షితంగా ఉంటుందని పేర్కొన్నారు. అదేవిధంగా, విద్యార్థులు తినే ఆహారం శుభ్రంగా ఉండి, పౌష్టికాహారం లభించేలా చూడాలని వంట చేస్తున్న వ్యక్తులకు సూచించారు. పరిసరాల పరిశుభ్రతపై దృష్టి విద్యార్థులు అనారోగ్యానికి గురి కాకుండా ఉండటానికి పాఠశాల ఉపాధ్యాయులు, నిర్వాహకులు, మరియు ఇతర సిబ్బంది ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. విద్యార్థులు కూడా తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకుని, వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవరచుకోవాలని వెంకటలక్ష్మి సూచించారు. మంచి విద్యతో ఉన్నత శిఖరాలు విద్యార్థులు మంచి విద్యను అభ్యసించి, జీవితంలో ఉన్నత శిఖరాలను సాధించాలని సూచించారు. చదువు మాత్రమే జీవితానికి వెలుగునిచ్చే మార్గమని పేర్కొంటూ, భవిష్యత్తులో తమతో పాటు సమాజాన్ని కూడా ఉన్నత స్థితికి తీసుకెళ్లే ప్రయత్నం చేయాలని ఆకాంక్షించారు.ఈ అవగాహన కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పి. శ్రీవాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పాఠశాల సిబ్బందికి, విద్యార్థులకు, మరియు వారికి సమీప ప్రాంతాల ప్రజలకు పరిశుభ్రత, ఆరోగ్యకరమైన ఆహారం గురించి మరింత అవగాహన కలిగినట్లు అధికారులు తెలిపారు.

## గ్రామాల్లో త్రాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలి

**- డిఆర్డిఓ పిడి సురేందర్**

**సూర్య,లింగంపేట్**

గ్రామాల్లో త్రాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని డిఆర్డిఓ పిడి సురేందర్ అధికారులకు ఆదేశించారు.ఆయన మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు,ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు, టెక్నికల్ అసిస్టెంట్లకు సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి కూలీల శాతం పెంచి కూలీలకు పనులు కల్పించాలన్నారు.ఇంటి టాక్స్ లు 100 శాతం వసూలు చేయాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు.గ్రామాల్లో ఎప్పటి కప్పుడు మురికి కాలువలు శుభ్రం చేయించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరేష్, ఎంపీఓ మలహరి,ఏపీవో నరేందర్,ఈసీ ముస్త్యాల పెద్ద రాజు,టెక్నికల్ అసిస్టెంట్లు గణేష్,అమర్, వినోద్,వివిధ గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఉపాదిహమి క్షేత్రస్థాయికులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి ని పురస్కరించుకొని ముస్తాబైన జోడు లింగాల ఆలయం..

**సూర్య,బీర్కూర్**

బీర్కూర్ మండల కేంద్రంలో మహా శివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని జోడు లింగాల ఆలయం సుందరంగా తీర్చిదిద్దారు. ఈ ఆలయంలో జోడు లింగాల నవగ్రహాలు ఉండడం విశేషం జోడు లింగాలలో ఒకటి బీర్కూర్ లో ఉండగా మరొకటి కాలేశ్వరం లో ఉందని గ్రామ పెద్దలు చెబుతుంటారు. అలాంటి జోడు లింగాలని దర్శించుకోవడం కోసం తెలంగాణ నుండి కాకుండా మహారాష్ట్ర నుండి కూడా భక్తులు తరలి వస్తారని మహాశివరాత్రి పురస్కరించుకొని పెద్ద ఎత్తున భజన కార్యక్రమాలు అభిషేకాలు నిర్వహించడంతోపాటు మరిసటి రోజు అన్నదానాన్ని నిర్వహిస్తారని కమిటీ తెలియజేశారు.

## మొదటి ప్రాధాన్యత ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలి..

**సూర్య, బీర్కూర్.**

బీర్కూర్ మండల కేంద్రంలో యువ కాంగ్రెస్ నాయకులు ముమ్మర ప్రచారాన్ని నిర్వహించారు. మండల కేంద్రంలోని



పట్టభద్రుల ఎన్నికల సందర్భంగా తమ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి అమూల్యమైన మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని నాయకుడు శశికాంత్ ప్రచారాన్ని నిర్వహించారు. అనంతరం ఓటు వేసే అభ్యర్థులకు స్లిప్పులను పంపిణీ చేశారు. ఆయన వెంట పృథ్వి, మదన్, అశోక్, పవన్ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ ఎమ్మెల్సీ ఉట్కూరు నరేందర్ రెడ్డిని గెలిపించండి

**- బార్ కౌన్సిల్ సమావేశంలో ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి పట్టణంలో ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతోంది. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మంగళవారం నాడు కామారెడ్డి పట్టణంలోని బార్ కౌన్సిల్ అసోసియేషన్ వారితో సమావేశం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్యే అభ్యర్థి ఫుట్కూరి నరేందర్ రెడ్డిని తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా షబ్బీర్ అలీ గారు మాట్లాడుతూన్యాయవాదుల సంరక్షణ చట్టం కోసం ప్రయత్నం చేస్తాం న్యాయవాదుల సంరక్షణ కొరకు ప్రత్యేకంగా మీ గళం వినిపించడానికి శాసనమండలిలో కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థికి పట్టభద్రులైన న్యాయ వాదులు కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపి గెలిపిస్తే, మీ తరఫున ప్రభుత్వంతో కలిసి మీ సమస్యలను పరిష్కరిస్తాడని హామీ ఇస్తున్న అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కార్యదర్శులు ఇతర సభ్యులు తదితరులు సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## చెరువు కట్ట పక్కన గుర్తుతెలియని మృతదేహం

**సూర్య- నవీపేట్:**

మండలంలో గల గాంధీనగర్ గ్రామ శివారు చెరువు కట్ట పక్కన గత రెండు రోజుల క్రితం మరణించిన దాదాపు 35 సంవత్సరాల వయసు గల మగ మృతదేహం ఒంటిపై ఎలాంటి బట్టలు లేకుండా పడి ఉండడాన్ని గ్రామస్తులు మంగళవారం సాయంత్రం గుర్తించి పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు పంచనామ నిర్వహించి మృతదేహాన్ని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇతను నాలుగు రోజుల క్రితం ఒంటిపై బట్టలు లేకుండా గ్రామంలో తిరిగినట్టు గ్రామస్తులు తెలిపారు.

## అనారోగ్యంతో వృద్ధుడు మృతి

**సూర్య,లింగంపేట్**

లింగంపేట్ మండలంలోని భవానిపేట గ్రామానికి చెందిన మిర్యాల పోచయ్య 62 అనే వృద్ధుడు అనారోగ్యంతో మృతి చెందాడని లింగంపేట్ పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ అధికారి తెలిపారు.ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి మంగళవారం మధ్యాహ్నం లింగంపేట్ మండల కేంద్రంలోని శ్రీ దుర్గా భవాని ఫాస్ట్ ఫుడ్ సెంటర్ వద్ద పడిపోయి చనిపోయినాడన్నారు. ఇతను కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడని మృతుని కుమారుడు కిష్టయ్య తెలిపారు.అతని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించమన్నారు.

## ఎమ్మెల్సీ ఎలక్షన్ దృశ్య వైన్స్లను బార్లను బంద్ చేయించిన ఎక్సైజ్ శాఖ

**- సర్కిల్ ఇన్స్పెక్టర్ షాకీర్ హైమద్**

**సూర్య ఎల్లారెడ్డి**

ఎమ్మెల్సీ ఎలక్షన్స్ సందర్భంగా ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎల్లారెడ్డి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోగల వైన్ షాప్ లు, బార్ , కల్లు డిపో లు, కల్లు దుకాణాలు మంగళవారం సాయంత్రం నాలుగు గంటల నుండి 25-02-2025 సాయంత్రం 4 గంటల నుండి 27 సాయంత్రం 4 గంటల వరకు మూసి వేయాలని ఉత్తర్వులు జారీ చేసారు ప్రతి ఒక్కరు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని లేనియెడల నిబంధనలను తుంగలో తొక్కి ఎవరైనా ఉల్లంగించిన కళ్ళు దుకాణాలు కానీ , వైన్స్, బెల్ట్ షాపులు , దొంగ చాటుగా ఎవరైనా విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆప్కారి శాఖ ఎల్లారెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్ షాకీర అహ్మద్. తెలిపారు ఆయన వెంట ఆప్కారి శాఖ సబ్ ఇన్స్పెక్టర్లు, గంగాధర్ రాజమోహన్ , పాటు ఆప్కారి శాఖ సిబ్బంది ఉన్నారు

## కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

**- కేసు నమోదు చేసిన పోలీసులు.**

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మండలం లోని హాజీపూర్ కట్టకింది తండా గ్రామానికి చెందిన కడావత్ రెడ్య 26సంవత్సరాలు అతని తండ్రి అయిన కడావత్ చందర్ కు గత కొంతకాలంగా తండ్రి పోషణ విషయమై చిన్న చిన్న గొడవలు జరుగుతున్నాయి. ఇట్టి గొడవల విషయమై మంగళవారం ఉదయం వారి గ్రామ పెద్దల సమక్షంలో పంచాయతీ మాట్లాడుతుండగా తండ్రీ కొడుకులకు మాట మాట పెరిగి ఇరువురి మధ్య గొడవ జరగగా క్షణికావేశంలో కొడుకైన రెడ్యా మనస్థాపం చెంది ఉదయం 11 గంటలకు వారి పొలంలో గల టేకు చెట్టుకు వైరుతో ఉరివేసుకొని చనిపోయినాడు అని మృతుని భార్య అయిన కడావత్ శాంత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎల్లారెడ్డి పోలీసులు తెలిపినారు. మృతునికి 2 పిల్లలువున్నారు.

## పోలింగ్ స్టేషన్ ను తాసిల్దార్ మహేందర్ కలిసి పరిశీలించిన జిల్లా నోడల్ అధికారి రామ్మోహన్

**సూర్య ఎల్లారెడ్డి.**

ఎల్లారెడ్డి మున్సిపల్ ఆవరణలో ఏర్పాటుచేసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ స్టేషన్ కేంద్రాన్ని జిల్లా నోడల్ అధికారి రామ్మోహన్ మంగళవారం సాయంత్రం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ స్టేషన్ వద్ద తగు ఏర్పాట్లు భద్రత కల్పించాలని మున్సిపల్ కమిషనర్ మహేష్ కుమార్ కు సూచించారు ఆయనతోపాటు ఎల్లారెడ్డి తాసిల్దార్ అల్లం మహేందర్ కుమార్ ఎల్లారెడ్డి సిఐ రవీందర్ నాయక్ ఎస్ఐ మహేష్ ఉన్నారు

## విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థానాల్లో ఉండాలన్నారు

**- ఇంటర్మీడియట్ నోడల్ అధికారి షేక్ సలాం**

**సూర్య కామారెడ్డి టౌన్**

కామారెడ్డి పట్టణంలోని లక్ష్మీదేవి గార్డెన్స్ లో వశిష్ట విద్యాసంస్థల కళాశాల వార్షికోత్సవం అంగరంగ వైభవంగా సాగింది. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఉన్న ఇంటర్ కళాశాల జిల్లా నోడల్ ఆఫీసర్ షేక్ సలాం మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు.